మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 25 నవంబరు 2023 పేజీలు 8

# నేతలకు మంత్రి పదవి 'గండం'

- కిస్సా కుర్సీకా
- నిన్న పార్లమెంటు నేడు జిల్లా పరిధిలో
- ఎత్తుగడలేంటి ? చిత్తయ్యే దెవరు ?



**గతంలో పార్లమెంటు నేడు జిల్లా..**

2018 ఎన్నికల ఫలితాలపై విశ్లేషణలు ఓటమి పొందిన సీనియర్ నేతతన ఓటమికి స్వంత పార్టీవారే కారణంఅంటూ చేసినవ్యాఖ్యలు జాగ్రత్తగా పరిశీలిస్తే ఇట్టే విషయం అర్ధమవుతుంది. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఓ సీనియర్‌నేత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తిరిగి సదరునేత గెలిస్తే మంత్రి బెర్త్ ఖాయం అన్న విషయం గ్రహించిన పార్లమెంటు పరిధిలోని ఓనియోజకవర్గం నేత సదరు మంత్రి ఓటమికి నాగర్‌కర్నూల్ జిల్లాలోని మరో నేతతో కల్సి పథకం వేసినట్లు రాజకీయవర్గాల్లో చర్చ కొనసాగింది. విపక్ష పార్టీకి చెందిన నేతకు ఆర్థిక సహాయంతోపాటు మాట సహాయం కూడా చేసి ఎలాగోలా సదరు సీనియర్‌ను ఓడించి తన మంత్రి పదవికి లైన్‌క్లియర్ చేసుకున్నట్లు కూడా రాజకీయవర్గాల్లో టాక్ కొనసాగింది.

**నేడు జిల్లా పరిధిలో..**

గత కొంతకాలంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఇద్దరు నేతలు తరచూ ఈ సారి తాము మంత్రినవుతా మంటూ బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ఒక నేత తాను మంత్రినయి మీ సంగతి చూస్తానంటూ అధికారులను, విపక్షాలను

రాజకీయ రుచి తగలగానే ఎమ్మెల్యే కావాలన్న కోరిక. కాస్తా సీనియారిటీ పెరిగితే మంత్రి పదవిపై ఆశలుపెంచుకోవడం సహజం. ఐతే మంత్రిపదవి దక్కేమాటెలా ఉన్నా అసలుకే మోసం అన్నట్లు ఎమ్మెల్యే పదవికే ఎసరు వచ్చే పరిస్థితి నెలకొంటుందని నాగర్‌కర్నూల్ జిల్లాలోని రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ గుబులురేపుతుంది. మంత్రిపదవి ఆశిస్తే ఎమ్మెల్యే పదవికి గండం ఏంటన్న విస్మయం సాధారణ ప్రజల్లో కల్గుతుండగా గత ఎన్నికలను జాగ్రత్తగా పరిశీలించే రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారు మాత్రం గతఅనుభవాల దృష్ట్యా ఈసారి మంత్రి పదవి గండం ఎవరికి ఉంటుందన్న చర్చ కొనసాగుతుంది.

– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్

2లో

# వార్ వన్‌సైడ్ అయ్యేనా?

- ఇటీవలే కారు దిగిన మంద... అదే బాటలో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం
- వారి చేరిక కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం
- ముగ్గురు ప్రత్యర్థులు ఓకేగూటికి..
- బహుజనుల ఏకంతో బంగ్లా రాజకీయాలకు చెక్ పడొచ్చా?
- రసవత్తరంగా మారిన అలంపూర్ రాజకీయాలు

**మానవపాడు మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అలంపూర్‌లో రాజకీయ సమీకరణాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తీరుపై ఆ ముగ్గురుది ఒకే బాటై తిరుగుబాటు మొదలైంది. ఒక ఎస్సి సామాజిక నియోజకవర్గంలో అగ్రకుల పెత్తనం మిగతా 2లో



# నేను చేసేదే చెప్పుతా..! చెప్పింది చేస్తా..!

- నన్ను ఓడించినా.. వనపర్తిని గెలిపించాను..
- ఖిలఘనపుంలో మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** నన్ను 2014 ఎన్నికల్లో ఓడించినా, అభివృద్ధిలో వనపర్తిని గెలిపించానని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖిలఘనపుం మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను చేసేది చెప్పుతానని, చెప్పింది చేస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చిన్నారెడ్డి మీద 2014 లో 4 వేలతో ఓడిపోయినా ఆ తర్వాత నేను చేసిన పనులను చూసి 2018 ఎన్నికల్లో అదే చిన్నారెడ్డి మీద 52వేల మెజారిటీతో గెలిపించానన్నారు. నేను చేసేదే చెబుతా, చెప్పింది చేస్తా జూటా మాటలు చెప్పడం నాకు రాదన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రంలో బతుకు దెరువు మీద సుస్థిరం చేశామని, ఇప్పటి వరకు సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, ఉపాధికల్పన వంటి వాటిపై పెట్టుబడులు మిగతా 2లో



# ప్రజలకు బిజెపిపై.. నమ్మకం పెరుగుతోంది

- మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి
- ఇంటలిజెన్స్ సేర్వేలో బిజెకి 45 సీట్లు ఖాయం



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. బిజెపి 119 మంది ఫీల్డ్ లో దిగిన తర్వాత వారి సత్తా ఇప్పుడేంటో తెలుస్తుందన్నారు. బి ఆర్ ఎస్ ను పూర్తిగా ప్రజలు నమ్మడం లేదన్నారు. బి ఆర్ ఎస్ మూడవ స్థానంలో ఉందని ప్రజలు అర్థమయ్యిందన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ లేదు.. గల్లీలో కాంగ్రెస్ లేదు అన్నారు. కర్ణాటకలో గెలిస్తే ఇక్కడ కూడా గెలుస్తామని ప్రచారం చేస్తున్నారు. బిజెపిని వదిలి కాంగ్రెస్ లోకి వెళ్లిన నేతలంతా మూడు నెలల తర్వాత ఎందుకు వచ్చినామని మదనపడతారన్నారు. ఎన్నికల్లో అక్కరకు రాని తాయిలాలు అమలు చేయలేని హామీలు చెప్పి ఈ పథకాల కోసం మొత్తం రాష్ట్రాన్ని అమ్ముకునే పరిస్థితి ఉందని ప్రజలు భావిస్తున్నారన్నారు. మిగతా 2లో

# ఎన్నికల వేళ భారీగా చీరల రవాణా

- ఉదయంనుండిసాయంత్రంవరకు హైడ్రామా
- జిఎస్టీ, స్క్వాడ్ ఆద్వర్యంలో వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- 12గంటల తర్వాత తమవేనంటూ వ్యాపారులరాక
- రెండు రోజుల్లో ఓ పార్టీ మహిళా సమ్మేళనంఉన్న వేళ ఘటన





నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో తనఖీలునిర్వహిస్తున్నదృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు కేవలం 5రోజులే సమయం ఉండగా నాగర్‌కర్నూల్ లోని ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుకు భారీ ఎత్తున చీరలు రావడం కలకలం రేపింది. చీరల రవాణా విషయం జిఎస్టీ అధికారులకు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయమే వచ్చి మూడులారీలను నిలిపివేశారు. బిల్లులు పరిశీలించగా చీరలు అందులో రవాణా చేయబడ్డట్లు గుర్తించారు. ఐతే పూర్తి స్థాయిలో వాటిని తనకీలు చేసేందుకు మిగతా 2లో

## నేతలకు మంత్రి పదవి 'గండం'

(మొదటిపేజీ తరువాయి)

బెదిరిస్తుండగా మరో నేత ఏకంగా తాను చేబట్టబోయే మంత్రి పదవిని సైతం చెప్పుకుంటున్నాడట. తనతో కల్సి రాని వారిని పార్టీనుండి ఇతరపార్టీలోకి వెలుతున్నవారిని సైతం ఈ నేత మంత్రి కాగానే చూసుకుంటానంటూ హెచ్చరికలుజారీ చేస్తున్నాడట.

● ఇంతకాలం చేస్తూ వస్తున్న వాగ్దానం అమలు పై ప్రశ్నించిన కొందరికి మంత్రి కాగానే డబుల్ బెన్‌ఫిట్ కల్గిస్తానంటూ నమ్మబల్కుతున్నాడు. ఇదిలా ఉండగా ఇరువురు నేతల్లో ఎవరి స్థాయి ఏంటన్న చర్చకూడా జరుగుతుంది. ఇద్దరూ ప్రజా ప్రతినిధులుగా సమానస్థాయే అయినప్పటికి ఉద్యమనేపధ్యంలో అధినేతతో ఉన్న సాన్నిహిత్యం, పార్టీ తరపున గతంలోనూ పోటీ చేసి ఉండటం, ఇపపటికే ఓ పదవి కల్గి ఉండటం, సామాజిక వర్గ నేపద్యం కల్సి వస్తాయన్న ఆశతో ఉన్నట్లు తెల్సింది. మరోనేత అధినేతతో అత్యంత సాన్నిహిత్యం కల్గి ఉండటం, లావాదేవీలు ప్లస్‌పాయింట్‌గా భావిస్తున్నట్లు ప్రచారంజరుగుతుంది. వీరి ఆశలు, సీనియారిటీ, అధినేత వద్దఉన్న సాన్నిహిత్యం, మంత్రికాగానే అంటూచేస్తున్న హెచ్చరికల మాటెలా ఉన్నా ఒక జిల్లాలో ఇద్దరు మంత్రులు ఎలా సాధ్యంఅన్న సందేహం తలెత్తుతుంది. ఇద్దరు నేతల్లో ఆ ఒక్కరు ఎవరో తేల్చుకునేందకు అంతర్గతంగా కుర్చీ ఆట కొనసాగుతున్నట్లు ప్రజారం జరుగుతుంది. ఆ ఒక్కడూతానేకావాలను కోవడం అందుకోసం ఏం ఎత్తుగడలు వేస్తారు? గత ఎన్నికల్లాగే అడ్డు తొలగించుకునే యత్నంలో వెన్ను పోటు యత్నాలు తప్పవా? పందెంలో గెలచి నిలిచేదెవరు? మంత్రి గండం నుంచి గట్టెకే దెవరన్నది ఆసక్తికరంగా మారింది.

## వార్ వన్‌సైడ్ అయ్యేనా?

(మొదటిపేజీ తరువాయి)



ఏంటని ఎవరికి వారు ప్రశ్నించు కున్నారో ఏమో? లేకపోతే ?ఎమ్మెల్సీ చల్లా అహంకారం ధోరణికి వారి పెత్తందారీ నాయకత్వానికి చెక్ పెట్టాలని నిర్ణయించుకున్నారేమో? మరి ఇప్పుడు ఆ ముగ్గురు నాయకులను ఏకం చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో వారి చేరిక ఆదనపు బలంగా మారనుంది. మాజీ ఎంపీ మంద జగన్నాథం, సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం వీరిద్దరూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ నేతృత్వంలో టీపీపీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరికతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో పుంజుకుందని చెప్పొచ్చు. దీంతో అలంపూర్ నియోజకవర్గంలో ముగ్గురు సీనియర్ నేతలు ఒకప్పటి ప్రత్యర్థులు ఒకే గూటికి చేరారు అన్న వార్త హల్ చల్ చేస్తోంది.అలంపూర్ రాజకీయాల్లో ఇక వార్ వన్ సైడ్ అయ్యేట్టు కనిపిస్తోందనే తీవ్ర చర్చ సాగుతోంది.

***– ముఖ్యమంత్రి నియంతృత్వ ధోరణి ఆ ముగ్గురిని కలిపిందా?***

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో తీసుకున్న నిర్ణయం చాలా తప్పని ఆ నిర్ణయమే పార్టీని నమ్ముకున్న వారికి ద్రోహం చేసిందని పలువురు అభిప్రాయం వ్యక్తమవుతుంది.అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలోఇలా తొందర నిర్ణయం మంచిది కాదని కొందరి వాదన.పార్టీకి కొన్ని ఏళ్లుగా సేవ చేసి పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తే వారిని సీఎం విస్మరించి ఒక వ్యక్తి స్వలాభం కోసం పార్టీకి ఏ మాత్రం పని చేయని సభ్యత్వం కూడా లేని వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం ఏంటని పలువురు రాజకీయ విశ్లేష కులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి నియంత పోకడకు అది నిదర్శ నంగా కనిపిస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు. మాజీ ఎంపీ మంద గాని సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం ఎంత మనోవేదనకు గురై ఉంటారని పలువురు అభిప్రాయ పడ్డారు .సీఎం తీసుకున్ననిర్ణయం వల్లే ఇప్పుడు ఈ ముగ్గురిని ఏకం చేసిందనే చర్చ జరుగుతోంది.సీఎం కాస్త ఆలోచించి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి వేరేలా ఉండేదని పలువురు అనుకున్నట్లు నికిడి. బహుజనులు ఏకంతో బంగ్లా రాజకీయాలకు చెక్ పడొచ్చేమో అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు మనందరి హక్కు అని దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుకు ఉందని శు క్రవారం జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30న జరిగే తెలంగాణ సాధారణ ఎన్నికల నేపథ్యంలో వనపర్తిలోని ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఎస్ వీ ఈఈపీ, ఆక్టివిటీ ద్వారా నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విస్తృతంగా స్వీప్ యాక్టివిటీ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 25న ఉదయం 10 గంటలకు వనపర్తి జిల్లా ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో "నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను" అనే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని అందరూ అధికారులు, ఉద్యోగస్తుల తో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఐడిఓసి అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

## నేను చేసేదే చెప్పుతా.! చెప్పింది చెస్తా.!

(మొదటిపేజీ తరువాయి)

పెట్టామన్నారు. ఇప్పుడు ప్రజల సంక్షేమంపై మరింత దృష్టి సారించామన్నారు. నీళ్లు, కరెంట్, రైతుబంధు ఇచ్చి, పండిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం నిలిచిందన్నారు. 5 ఏండ్లకు గతంలో 50 సిఎం సహాయ నిధి చెక్కులు వస్తే గగనం, కానీ నియోజకవర్గం పరిధిలో గడిచిన 5 ఏండ్లలో 17 వేలు సిఎం సహాయ నిధి చెక్కులు బాధితులకు అందించాన న్నారు. ఆఖరి 10 సంవత్సరాల్లో కాంగ్రెస్ హయాంలో 24 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఆయన చెప్పారు. తెలంగాణ ఏర్పాటు అయిన ఆంధ్ర, తెలంగాణ ఉద్యోగుల విభజన పంచాయతీ తెంపడానికి రెండేళ్లు పెట్టిందని, మిగిలిన 7 ఏండ్ల కాలంలో 1 లక్ష 62 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 6.50 లక్షల మంది కంప్యూటర్ ఉద్యోగాలు, 16 లక్షల మందికి పారిశ్రామిక రంగాల్లో ఉపాధి వచ్చిందని, దీని మీద మాట్లాడే దమ్ము ఎవరికీ లేదన్నారు. రాష్ట్ర జనాభా 4 కోట్లు అందులో వ్యవసాయం రంగం మీద 2.50 కోట్ల మందికి ఉపాధి వచ్చిందన్నారు. పేదరికం లో ఉండే మహిళలకు రూ 3 వేలు, సౌభాగ్యలక్ష్మి, భూమి లేని వారికి కూడా కేసిఆర్ బీమా పథకంను రైతు బీమా తరహాలో అందచేస్తామన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధర కేంద్రం చేతిలో ఉంటుందని, అది పెరగడమే తప్ప తగ్గడం లేదన్నారు. అందుకె రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీ భరించి రూ 400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖాళీ జాగా ఉండి ఇండ్లు కట్టలేని నిరుపేదలకు వేడి నీళ్లకు చల్ల నీళ్లకు తోడుగా ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ 3 లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. కంప్యూటర్ సైన్స్ చదుకున్న వారి కోసం రూ 22 కోట్లతో వనపర్తి జిల్లా కేంద్రం లో ఐటి టవర్ ను ఏర్పాటు చేస్తున్నామని భవిష్యత్తులో హైదరాబాద్‌కు వెళ్లకుండా వనపర్తిలోనే ఉపాధి దొరుకుతుందన్నారు. దీనితో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాకర్టీ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబందించిన పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. పెద్ద విద్యావంతుడు కాంగ్రెస్ అంటే చిన్నారెడ్డి, చిన్నారెడ్డి అంటే కాంగ్రెస్ అని నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికి తెలుసు అలాంటి చిన్నారెడ్డి కి ఢిల్లీ కి పిలిపించి ఇచ్చిన టికెట్ కు గ్యారంటీ లేదని చెప్పారు. వాళ్లు ఇచ్చే 6 గ్యారంటీల పరిస్థితి ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. 100 జాకీలు పెట్టిన లేవని కాంగ్రెస్ పార్టీ, అలాంటి పార్టీకి ఓటు వేస్తే వృధా అవుతుందని ఆయన చెప్పారు. కళాశాలలు కావాలంటే గతంలో ధర్నాలు చేసిన సందర్భాలు ఉండేవనీ, తెలంగాణ ఏర్పాటుకు కాకముందు 3 మెడికల్ కళాశాలలు ఉండేవన్నారు.తె లంగాణ ఏర్పాటు అయిన తరువాత 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయగా ముందు వరుసలో వనపర్తి కి తీసుకొచ్చనన్నారు. ఇంజనీరింగ్ రాష్టంలో 4 ఉండేవి 5 వది వనపర్తి లో ఏర్పాటు చేశానన్నారు. ఇలా ఎన్నో విద్యాసంస్థలను జిల్లా ఏర్పాటు చేయడం వల్లనే సాధ్యం అయిందిని ఆయన వివరించారు. 2014 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలు అయితే నీ అవసరం చాలా ఉంది అని సిఎం కెసిఆర్ పిలిపించి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చేసి సాగునీటి ప్రాజెక్టుల పని మీద ఉండు అని చెబితే పక్షి లాగా పని చేసి వనపర్తి జిల్లాను చేసి సాగునీళ్లు తెచ్చానన్నారు. ఈ ఎన్నికల ప్రచారం లో మంత్రి వెంట జిల్లా శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, సింగిల్ విండో డైరెక్టర్లు వెంకట్రావు, మధుసూదన్ రెడ్డి, జిల్లా సమన్వయ కర్త రాములు యాదవ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ భారీగా చీరల రవాణా

(మొదటిపేజీ తరువాయి)

ట్రాన్స్‌పోర్టువారు సహకరించకపోవడం రెండు రోజుల్లో ఓ ప్రధాన రాజకీయ పార్టీ నాగర్‌కర్నూల్‌లో మహిళా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్న క్రమంలో చీరల రాకపై తీవ్ర అనుమానాలు రేకెత్తాయి. కొన్నిదుకాణాల పేరున వచ్చిన ఈ చీరలు టవల్స్ ఇతర గార్‌మెంట్సుకోసం ఏ దుకాణాదారుకూడా ట్రాన్స్‌పోర్టు వద్దకు వచ్చి అనుమానాలుతీర్చేందుకు ప్రయత్నిచకపోవడంతో దుకాణా దారులపేరున బుక్‌చేసి చీరలను ఎన్నికల్లో పంపిణికి తీసుకు వచ్చినట్లు అనుమానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో ఎన్నిల స్క్వాడ్‌కు ఫిర్యాదు అందింది.దీంతో స్క్వాడ్ రంగంలోకి దిగి లారీలను సాయంత్రం నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆతర్వాత పలువురు వస్త్ర వ్యాపారులు సంఘాల నేతలు స్టేషన్‌కు చేరుకున్నారు. దాదాపు 22 బండిల్స్‌లో చీరలు ఇతర వస్త్రాలు వచ్చినట్లుగుర్తించి స్క్వాడ్ టీం లీడర్ నగేష్, జిఎస్టీ ఎసిటిఓ వెంకటయ్యల ఆద్వర్యంలో పూర్తిస్థాయిలో తనఖీలు నిర్వహించారు. కాగా చీరల రవాణాపై ఉదయంనుండి జిఎస్టీ అదికారులు విచారణ జరుపుతున్నా ,మద్యాహ్నం స్వాడ్‌రంగంలోకి దిగి లారీలను స్టేషన్‌కు తరలించే దాకా బిల్లుల్లో పేర్కొన్న వ్యాపారులు ఏ ఒక్కరూ అక్కడికి రాకపోవడంపై పలుఅనుమానాలు రేకెత్తిస్తు న్నాయి. ఉదయం 5గంటలనుండి సాయంత్రం5గంటల వరకు అంటే 12గంటలకు గాని వ్యాపారులు ఎందుకుస్పందించలేదన్నది ప్రశ్నార్ధకంగా మారింది. వారిపేరున మరెవరైనా ఈ చీరలను బుక్‌చేసి తెప్పించారా? ఆవిషయం సాయంత్రందాకా వారికి తెలిలేదా? లేదా సాయంత్రంఎవరి ప్రోద్భలంతోనైనా తమవేనంటూ వచ్చారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నవి.ఈ విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో విచారణజరుపుతున్నారు. కాగా ఈ రెండు లారీలతోపాటు మరోలారీ కూడా రాగా అందులో ఎలాంటి బిల్లులు లేని రూ.10లక్షలవిలువైన ఐరన్ ప్లాస్టిక్ పైపులు ఉన్నట్లు జిఎస్టీ అధికారులుగుర్తించి ఆలారీని సైతం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రంవరకు కూడా ఆ సరుకు తమదేనంటూ ఏ వ్యాపారిరాకపోవడం బిల్లులు లేకుండా ఎలారవాణాఅయిందన్న విషయం ట్రాన్స్‌పోర్టు అదికారులుకూడా సరైన సమాధానం ఇవ్వకపోవడం గమనార్హం.

## ప్రజలకు బిజెపిపై నమ్మకం పెరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌లో గెలిచిన నాయకులు అమ్ముడుపోయేవారని ప్రజలు అంటున్నారు. పాలమూరు అసెంబ్లీలో బిజెపి అభ్యర్థి మిథున్ కుమార్ రెడ్డి ఒక నెల తర్వాత ప్రచారం మొదలు పెట్టినా ప్రజల్లో దూసుకుపోతున్నాడని అన్నారు. పాలమూరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్ రెడ్డిని గెలిపించి బిజెపి సత్తా చటాలన్నారు. బిజెపి.. కాంగ్రెస్ మధ్య 2500 ఓట్ల తేడా నడుస్తుందన్నారు. తప్పకుండా అతి త్వరలోనే అది కూడా బిజెపి అధిగమించి విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయిన తర్వాత 10 సంవత్సరాల పాటు పాలమూరు ప్రజల ముఖమే చూడలేరన్నారు. మిథున్ రెడ్డి పద్మావతి కాలనీలో ఉన్న ఆయన ఇంట్లోనే ఉండి ఇక్కడి ప్రజలకు సేవ చేస్తాడన్నారు. వృద్ధులు, యువకులు ,మహిళలు అందరు కూడా మిథున్ రెడ్డికే ఆశీర్వదిస్తున్నారన్నారు.26వ తారీకు నాడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాలమూరుకు వస్తున్నాడన్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం పాలమూరులో ఏర్పాటు చేసే సభలో వారు పాల్గొంటారన్నారు. భారీ ఎత్తున ప్రజలు వారి రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి.. అక్రమాలను బుల్డోజర్ తో తోడేసేందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వస్తున్నాడన్నారు. జాతీయవాదులు, యువకులు, మేధావులు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి, జిల్లా ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి. రమేష్ అసెంబ్లీ కన్వీనర్ అచ్చిగట్ల అంజయ్య, మఠం మయూరి నాథ్. తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడా రావద్దు

### - ఎన్నికల వ్యయపరిశీలకులు భేరా రామ్ చౌదరి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతీ ఖర్చును లెక్కించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బేరా రామ్ చౌదరి అన్నారు. శాసనసభ ఎన్నికలు దగ్గర సమీపిస్తుండడంతో ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలపై ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ చౌదరి రోజువారి అకౌంట్స్ రెండో విడత తనిఖీని పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు సమావేశ మందిరంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలు క్లుప్తంగా పరిశీలించారు. నామినేషన్లు వేసిన రోజు నుంచి గురువారం వరకు అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలను ఆ పార్టీ ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడా రావద్దు అని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడాలు లేకుండా చూసుకోవాలని అకౌంట్ పరిశీలన అధికారులకు అధికారులకు సూచించారు. అభ్యర్థుల అకౌంటు పుస్తకాలు, ఓచర్లు, బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు, వారి ఏజెంట్లు అడిగిన సందేహాలను పరిశీలకులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ ప్రత్యేక అధికారి శ్యాంబాబు, సహాయ వ్యయ నోడల్ అధికారి జహంగీర్, అబ్జర్వర్ లైజన్ ఆఫీసర్ మన్సూర్ అకౌంట్స్ బృందాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
25 నవంబరు 2023

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి: అమృత తేజస్విని



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూతుర్లు అయినటువంటి తేజస్విని, అమృత ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వీరికి నాగసానిపల్లి గ్రామంలో యువకులు మహిళలు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో చేరుకొని ఘన స్వాగతం పలికారు .వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు బొడ్డెమ్మలతో వర్షంలో చిందులు వేస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. తేజస్విని, అమృత ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నిరంజన్‌రెడ్డి వల్లే వనపర్తి జిల్లా సస్యశ్యామలంగా మారిందని, బారాస ప్రభుత్వం వల్లే రైతులకు ఎంతగానో మేలు జరిగిందని, నేడు పల్లెలు పట్టణాలుగా మారాయి అని మళ్లీ బారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, రాజు యాదవ్, సింగల్ విండో చైర్మన్ లు రామ్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పెద్ద సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ యువకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజల్లో చైతన్యం వచ్చింది : జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది అని బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధిష్టానం నిర్ణయించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందుబాటులో ఉంటూ వాటిని అమలు చేసేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి జీ మధుసూదన్ రెడ్డి కృషి చేస్తారని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజల్లో చైతన్యం వచ్చిందని, కిషన్ రావు మరియు కౌకుంట్ల మండల ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల ఉప సర్పంచ్ నీలి నరసింహులు, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, నరేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, వడ్ల సూరి, ప్రభు, మన్యపు రెడ్డి, కురువ కొండన్న, జయన్న, పంతులు మహేష్, కావలి మహేష్, బంటు నాగన్న, గోపాల్, చంద్రమౌనీ శీను, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో నవాబ్‌పేట బీఆరెస్ నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బీఆరెస్ పార్టీ అభ్యర్థి ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి గెలుపు కోసం సర్పంచ్ గోపాల్‌గౌడ్ యువత ఆధ్వర్యంలో మండల కేంద్రములో ఇంటింటి ప్రచారం చేస్తూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే ముఖ్య మంత్రి కేసీఆర్ ను మూడో సారి ముఖ్య మంత్రిగా ప్రజలు తమ ఓటుతో ఆశీర్వదించాలని అని ప్రచారం చేశారు. స్వరాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ప్రజల కోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఇచ్చిన హామీలతో పాటు కళ్యాణ లక్ష్మి రైతు బంధు భీమా ప్రాజెక్టులు నిర్మాణం 24గంటల ఉచిత విద్యుత్ మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్ళు అందించిన ఘనత బీఆరెస్ ప్రభుత్వానికి దక్కింది అని సూచించారు.మరోసారి ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి గెలుపు కోసం తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ గౌడ్ కోట్ల రాజేష్ సంపత్ సుధాకర్ గిరి ఆంజనేయులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను కలిసిన మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి శుక్రవారం వనపర్తి పట్టణంలోని పలు మసీదులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి మీ సేవకుడిగా రుణం తీర్చుకుంటా....

## - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి అని మీ సేవకుడిగా ఈ ప్రాంతానికి రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తర్నికల్, తర్నికల్ తాండ, శ్రీరామ్ నగర్ లో జడ్పీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు, ముందుగా తర్నికల్ గ్రామానికి విచ్చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి గ్రామ సర్పంచ్ పాండు గౌడు, ఎంపిటిసి పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అశేష జన సందోహంతో ఘన స్వాగతం పలికారు, అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామదేవతలను దర్శించుకున్నారు, అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ప్రజల ఉద్దేశించి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు, నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అవేవీ అమలు కాలేదని మండిపడ్డారు, పుట్టుకో మాట చెప్పుకుంటూ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్ ను ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి, పేపర్ లీకేజీలతో నిరుద్యోగ జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు, ఉత్తర తెలంగాణ ను ఒక విధంగా దక్షిణ తెలంగాణ ను ఒక విధంగా కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు, ఈ ప్రాంతం అభివృద్ధి చేయడంలో జైపాల్ యాదవ్ విఫలమయ్యారని ఆరోపించారు, అభివృద్ధికి మలుపు కాంగ్రెస్ పార్టీ గెలుపు అని కల్వకుర్తి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు, ప్రతి గ్రామాలలో కాంగ్రెస్ జెండాను కళ్లకు అద్దుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా ప్రజలు తరలి వస్తున్నారన్నారు, కాంగ్రెస్ తోనే పేద ప్రజల జీవితాల్లో వెలుగులని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఎద్దేవ చేశారు, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, అనిల్ గౌడ్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు..

## - డిసెంబర్ 3న హమాలీ సభ్యత్వం తీసుకోవటానికి సిద్దంగా ఉండాలి

## - మంత్రి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ ఫైర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయని బిఆర్ఎస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలతో ఎన్నికై మంత్రి పదవి పొందిన నిరంజన్ రెడ్డి తన పదవిని అడ్డం పెట్టుకుని అభివృద్ధి పేరిట అవినీతికి,అరాచకాలకు పాల్పడ్డారని, దేవాదాయ, పెబ్బేరు సంత భూమితో పాటు కృష్ణా నదిని సైతం ఆక్రమించాడని ఆయన ఆరోపించారు. భూ ఆక్రమణ ఆరోపణలపై మీడియాను తీసుకెళ్తానని ప్రగల్భాలు పలికిన మంత్రి నేటి వరకు కూడా ఎందుకు తీసుకెళ్లలేదో ప్రజలకు చెప్పాలన్నారు. గిరిజన బిడ్డను అడ్డం పెట్టుకుని సబ్సిడీలు , కాంట్రాక్టులు , అక్రమాస్తులు కూడబెట్టుకున్న మంత్రి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించారని ఆయన విమర్శించారు.గతంలో కూడా ప్రజల తరపున ప్రశ్నించిన బీసీ నాయకులపై అనేక కేసులు పెట్టించడమే గాక, ఉద్యమకారులను పోలీసుల చేత విచక్షణా రహితంగా కొట్టించిన ఘనత కూడా మంత్రికే దక్కిందన్నారు. నర్సింగ్ కళాశాల, భగీరథ ఫంక్షన్ హాల్లో, బిఎస్సి అగ్రికల్చర్ కళాశాల కోళ్ల ఫామ్ లలో నిర్వహించటం అభివృద్దా అనిఆయన సూటిగా ప్రశ్నంచారు. అవినీతి, అరాచక మంత్రికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నా రు.నిరుద్యోగులను అవహేళన చేసి మాట్లాడిన మంత్రి డిసెంబర్ 3న హమాలీ సభ్యత్వం తీసుకోవటానికి సిద్దంగా ఉండాలన్నారు. మంత్రి తన క్యాంపు కార్యాలయం ఖాళీ చేయకుండా, అధికారిక వాహనాలను సైతం ప్రచారానికి వాడుకుంటున్న కూడా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోకపోవటం సరికాదన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన మంత్రి డబ్బుల ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని, ఇవాళ, రేపు కోట్లాది రూపాయలు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయని, వీటిపై ఎన్నికల అధికారులు నిఘా పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ సైతం డమ్మీ అయ్యారని, ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోవట్లేదన్న విమర్శలు వస్తున్నాయని, ప్రజలు కట్టిన పన్నుల ద్వారా జీతాలు తీసుకుంటూ నాయకులు చెప్పినట్టు పని చేయడం సమంజసం కాదన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని, ఎన్నికలు సజావుగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అంజన్న యాదవ్, మురళీధర్ గౌడ్, టైలర్ కృష్ణ, తిరుపతి యాదవ్, ఎడవల్లి భాస్కర్, సత్తయ్య, రమేష్ నాయక్, కిషన్, వెంకటేష్ యాదవ్, రంగదాస్ గోపాల్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు

# ప్రజల శ్రేయస్సే నా లక్ష్యం, నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

## - దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిన్ని గెలిపించిఅధికారంఇస్తే నియోజకవర్గంలో వాగులు, వంకలు, చెరువులు, గుట్టలు, దందాలు, దౌర్జన్యాలు చెయ్యడమే సరిపోయిందని ఏ ఒక్క గ్రామాన్ని బాగుపర్చినా దాఖలాలు లేవని దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రచారంలో భాగంగా కొత్తకోట మండల పరిధిలోని నాటవెళ్ళి గ్రామం, జిఎంఆర్ పై ఉన్న అభిమానంతో ప్రజలు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నాపై ప్రజలకు ఉన్న అభిమాన్నానికి కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది మీ కోరికలు నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామనిఅన్నారు. పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు ఒక తుల బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 సాయంతోపాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, మహిళలకు వంటగ్యాస్ 500. రూపాయలకే ఇస్తామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏడాది జూన్ రెండు నాటికి అన్ని శాఖలలో జాబ్ క్యాలెండర్ కేటాయించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలను పూర్తి చేస్తామని అన్నారు. నేను మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నా నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరపు బీచుపల్లి మాట్లాడుతూ ఇప్పుడున్న సర్పంచ్ భర్త మాజీ సర్పంచ్ ఎద్దుల నాగేష్ చెరువును మొత్తం కబ్జా చేశారు,ఊరును బాగు చెయ్యమంటే గౌడవల్లి డెవలప్ చేశారు, ఊరును మాత్రం గాలికి వదిలేశారని. గ్రామంలో కల్యాణలక్ష్మి చెయ్యాలంటే అమాయకప్రజలతో 15000 నుంచి 20వేలదాకా డబ్బులు తీసుకుంటున్నారని ముస్సలోల్ల నుంచి ముతక వరకు పింఛన్లు ఇప్పించడంలో కమీషన్లు తీసుకుంటున్నాడని అన్నారు. తాను అడ్వాన్స్ ఇచ్చినా గుంపు మేస్త్రీలు ఏ ఒక్కరైనా అభివృద్ధి చెందారని మిత్తిలకు నువ్విచ్చినా పైసలు మిత్తి, మిత్తి పెరిగి సామాన్య ప్రజల నెత్తి వాసిపోతున్నదని, ఇక్కడున్న ప్రజలను భయ పెట్టడం కాదు.నువ్వు ఊరికి చేసిన మేలు ఏంటో ఒక్కటైనా చెప్పని సూటిగా ప్రశ్నించారు. పైవన్నీ ఆధారాలతో నేను చౌరస్తాకు వస్తా చర్చకు నువ్వు సిద్ధమానీ మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల పథకాలను ఏ విధంగా ఉపయోగపడతాయని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

## తెలంగాణలో బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : బిజెపి అభ్యర్థి రతాంగ్ పాండ్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణలో బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణపేట బిజెపి పార్టీ అభ్యర్థి రతాంగ్ పాండ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్నా మని కొండ, పెరికి వీడు, రాజు నాయక్ తండా ,కేశవపూర్, మల్కాపూర్ గ్రామాలలో నారాయణపేటఅభ్యర్థి పర్యటించి బిజెపి పార్టీకి ఓటు వేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నేతృత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేశారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న ప్రజలు బిజెపి పార్టీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో,బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మణికొండ సర్పంచ్ గంగన్న, బిజెపి నాయకులు రాములు గౌడ్, వెంకట్రాంరెడ్డి మల్లు రంగారెడ్డి, గోవింద్ నాయక్, యాదిరెడ్డి , నాగరాజ్ గౌడ్, చెన్నయ్య, శ్రీకాంత్ ఇతరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండలంలోని బెక్కెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో కారు జోరు. కొల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిరం హర్ష వర్ధన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు, యువకులు, ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ గవర్నమెంట్ వచ్చినవెంటనే జరిగే సంక్షేమ పథకాల గురించి వికలాంగులకి 6016 పెన్షన్ వృదులకి 5016 వెల పెన్షన్, తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5లక్షల కెసిఆర్ బీమా 400 కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి స్కీమ్ కింద ప్రతి మహిళకు 3000 పెన్షన్, రైతు బంధు ఎకరానికి 16000వేల చొప్పున అందజేస్తున్నారు. ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి అందజేస్తాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ కిరణ్ కుమార్, రమేష్ సింగ్, కృష్ణ,బాల్ రెడ్డి, గోల్ల గోపాల్, శివ, రాజు, వెంకటస్వామి, వెంకటేష్,మద్దిలేటి, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు ఆమనగల్ బహిరంగ సభను విజయవంతం చేయండి : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు ఆమనగల్ లో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, టీపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు, కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు సభకు తరలిరావాలని కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతు కమిటీ అధ్యక్షుడు తాడూరు వెంకటస్వామి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి పంటకు మద్దతు ధర కలిపిస్తూ ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందిని , అదేవిధంగా రైతులు ఎవరు దళారులకు వరి పంటను అమ్మి మోసపోకూడదని, ప్రభుత్వం రైతుల పండించిన ప్రతి వరి గింజను కొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సిసి శోభ, మహిళా సంఘం సభ్యులు, పబ్బా గోవిందమ్మ, గుర్రంపల్లి పద్మమ్మ, కట్టారి శ్రీదేవి, బుక్ కీపర్ వెంకట్ స్వామి, రైతులు పాల్గొన్నారు.

# అవినీతి,అరాచక పాలనను అంతం చేద్దాం

**- అభివృద్ధి ముసుగులో అవినీతి - వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** అవినీతి, అరాచక పాలనను అంతం చేద్దామని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం లో పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండల పరిధిలోని జంగమయ్య పల్లి, బలిజపల్లి, ఎర్రగట్టు తండా, పామిరెడ్డిపల్లి వీరాయపల్లి గ్రామాలలో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఎర్రగట్టు తండాలో తన ప్రచారాన్ని ప్రారంభించిన ఆయనకు గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జంగమయ్యపల్లి , బలిజపల్లి గ్రామాలకు చేరుకున్న ఆయనకు జంట గ్రామాల నుంచి అశేషంగా తరలివచ్చిన జనం మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అరాచక పాలన కొనసాగుతుందని, గత పదేళ్లుగా అభివృద్ధి ముసుగులో పూర్తి అవినీతి పాలన కొనసాగిందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ స్థలాలు, దేవుడు మాన్యాలు, కనిపించిన గుట్టలన్నింటినీ మాయం చేశారన్నారు. అభివృద్ధి పేరుతో కమిషన్లు దండుకొని సొమ్ము చేసుకున్న నాయకులు నేడు శ్రీరంగనీతులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే తనకు ఏ విధంగానూ సమవుజ్జి కాదని, తాను బస్సుల్లో తిరిగే రోజుల్లోనే నేను కారులో తిరుగుతూ రాజకీయాలు చేశానని మేఘారెడ్డి అన్నారు. సర్పంచ్ గా ఎమ్మెల్యేగా గత 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని వార్డు నెంబర్ గా గెలవలేని ఆయన ఉద్యమ ముసుగులో ఎమ్మెల్యే సీటు సంపాదించుకొని నేడు ఎగిసిపడుతున్నాడని దుయ్యబట్టారు. వనపర్తి లో ఈ అరాచక పాలనను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి తనను ఆశీర్వదిస్తే అన్ని రంగాలుగా వనపర్తిని కాపాడుకుంటానని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు పెన్షన్ తో పాటు ఇంట్లో ఉన్న మహిళా సంఘం సభ్యురాలికి రూ: 2500 ఆర్థిక సహాయం అందు తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పేరున 5 లక్షల ఆర్థిక సహాయం, ఇంటి స్థలం అందిస్తుందని ఆయన చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన, రైతు భరోసా ద్వారా 15 వేల పంట సహాయం, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం లాంటి అనేక పథకాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిందనన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తను గెలిపిస్తే సంక్రాంతి పండుగ నుంచి మనకు మంచి రోజులు వచ్చినట్లేనని ఆయన తెలిపారు. అనంతరం పామిరెడ్డిపల్లి, వీరయ్య పల్లి గ్రామాలకు చేరుకున్న ఆయనకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, పాంరెడ్డిపల్లి సర్పంచ్ సిద్దయ్య. ముందర తండా సర్పంచ్ జయంతి, చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, రమేష్ గౌడ్, గిరిజ, సుభాష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల లెక్కింపు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- ఎన్నికల పరిశీలకులు పి వసంత కుమార్**



**గద్వాల మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల లెక్కింపు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు పి వసంత కుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం గోనుపాడు సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న గద్వాల్ మరియు ఆలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంలను పోలీసు పరిశీలకులు అనుపంశర్మ, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల జరిగే ముందు ఈవీఎంల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి,పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను చెక్ చేశారు, లైటింగ్, ఫాన్స్ ఏర్పాటు చేయాలనీ, బ్యారికేడ్లు, పార్కింగ్, మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ నర్సిములు , డి ఇ కిరణ్ కుమార్ , డిపిఆర్ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగాపురంను మండల కేంద్రంగా ఏర్పాటు చేసిన మంత్రి

**- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్విని**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తిని జిల్లా కేంద్రం కావడంతో నూతన మండల ఏర్పాటు లో భాగంగా గ్రామ పంచాయతీ గా ఉన్న శ్రీ రంగపురం ను మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండల కేంద్రం గా ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్విని లు అన్నారు. శుక్రవారం మండల నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో రూ 20 లక్షలతో సబ్ సెంటర్ రూ 10లక్షలతో నూతన డ్రైనేజి ల నిర్మాణం, రూ కోటి 84 లక్షలతో 35 సిసి రోడ్ల నిర్మాణం, రూ కోటి 98లక్షలతోమిషన్ భగీరథ పథకం ద్వారా 1132 నల్లా కలెక్షన్లు, రూ 31 లక్షలతో కేజీబివి భవన నిర్మాణం, రూ 31 లక్షలతో ఎంఆర్సి భవనం, రూ 85 లక్షలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతుల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్ రెడ్డి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగుతున్న మంత్రి నిరంజన్ రెడ్డిని మరొకసారిఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను కలిసిన పలు పార్టీల అభ్యర్థులు







**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని పలు మసీదుల వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులను శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి, ముస్లిం సోదరులను కలిసి తమ తమ పార్టీలకే ఓటు వేయాలని అభ్యర్థించారు, ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆచారి, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండని జైపాల్ యాదవ్, ఆకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కసిరెడ్డి నారాయణరెడ్డి తమ పార్టీలకే ఓటు వేయాలని ముస్లిం సోదరులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామన్న అయిజ యెబూ యువసేన



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలో ఎన్నికల హడావిడి ముమ్మరంగా సాగుతోంది. అయిజ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యెబు తన సైన్యం తో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో లాయర్ వేమరెడ్డి, రంగారెడ్డి వావిలాల వారి ఆధ్వర్యంలో చల్లా వెంకట్ రామిరెడ్డి సమక్షంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నాయకులు అటూ ఇటూ పార్టీలు మారుతున్న క్రమంలో ఎమ్మెల్యే అబ్రహం అనుచరుడైన టిఆర్ఎస్ నాయకులు యెబు వారి అనుచరులు 200 బైక్ లపై ర్యాలీగా వెళ్లి లాయర్ వేమరెడ్డి, వావిలాల రంగారెడ్డి ల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రామిరెడ్డి సమక్షంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యెబు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు ఇచ్చిన అన్ని మరి ఏ పార్టీ ఇవ్వలేదని కాబట్టి బిఆర్ఎస్ పార్టీకే మీ ఓటు వేసి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కు గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను కలిసిన మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని పలు మజీద్ ల వద్ద శుక్రవారం మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముస్లిం సోదరులను కలిసారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాటాడుతూ ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉందని, మీకు అండగా నిలిచిన పార్టీని, ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలో భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల వసతులతో షాదీ ఖానాల నిర్మాణం ఏర్పాటు చేయండం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాత మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా రూ లక్ష 116 లను అందచేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. మంత్రి వెంట మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం చేసిన మేఘారెడ్డి సతీమణి



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** వనపర్తి మున్సిపాలిటీ (30 వార్డు)లోని జంగిడిపురం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మేఘారెడ్డి కి మద్దతుగా ఆయన సతీమణి తూడి శారదా రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. మెగా రెడ్డి సతీమణి మంగంపల్లి సర్పంచ్ తూడి శారదా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ స్కీములను కాలనీవాసులకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. అందులో భాగంగా ఒక లాండ్రీ షాపులు ఇస్త్రీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి కి ఓట్లు వేసి గెలిపించాలని ఆమే కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జంగిడి రాజు, వార్డు ప్రధాన కార్యదర్శి . తిరుపతయ్య, శ్యామల, లక్ష్మి, కవిత తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఈనెల 30 తారీఖున జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ చల్లా బలపరిచిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడును గెలిపించాలని చైర్మన్ చిన్న దేవన్న మాట్లాడుతూ మన అలంపూర్ నియోజకవర్గంను ఎమ్మెల్యే అబ్రాహాము ఎలాంటి అభివృద్ధి చేయకుండా భ్రష్టు పట్టించారని ఇప్పుడు చల్లా బలపరిచిన విజయుడు ప్రజానాయకుడు కాబట్టి ఆయనను తప్పకుండా గెలిపించుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాజేశ్వరి, కౌన్సిలర్ నాగమ్మ, మాజీ ఎంపిటిసి శేషన్న, స్వామిదాసు, డబ్బ సైమన్, ఏసురత్నం, దేవరాజు చిన్నన్న మేస్త్రి, నక్క ఏసేపు, లెనిన్ బాబు, నరేష్, ఎలియజర్, రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తూ ప్రచారం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన తెలరాళ్లపల్లి సర్పంచు రేనమ్మ



**పానగల్ (మేజర్న్యూస్):** తెల్లరాళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రేనమ్మ మౌలాలి అధికార బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దాదాపు 100 మంది అనుచరులతో కలిసి కొల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో. పార్టీలో చేరిన సర్పంచ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలకు జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సర్పంచ్ రేనమ్మ మౌలాలి మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీలో ఒకే వర్గానికి చెందిన నాయకుల ఆధిపత్యం నడుస్తుందని, బీసీలను అణిచివేసేందుకు ఎమ్మెల్యే మండల స్థాయి నాయకులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

## విజయుడు గెలుపుకోసం ఇంటింటి ప్రచారం
## - వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ కరుణసూరి



**రాజోలి, మేజర్ న్యూస్ :** మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో శుక్రవారం విజయుడు గెలుపు కోసం వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ కరుణసూరి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణసూరి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లను కలిసి వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి విజయుడుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్నరెడ్డి, కోదండరాం రెడ్డి, మహేష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చిన్న హనుమంతు, దస్తగిరి, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి, రాజు, రాజన్న, లాజర్, రత్నం, భీసన్న, గిడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత - హీ- సేవ-
## - ఎన్ఎస్ఎస్ఒక రోజు మాసిన్ క్లీనింగ్ (స్వచ్ఛ-భారత్)



**మహబూబ్నగర్ పియు మేజర్ న్యూస్ :** శుక్రవారం మహబుబ్ నగర్ "రద్దీ ప్రాంతాలలో స్వచ్ఛత:- క్లీనింగ్ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ సెల్ అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి రిజనల్ డైరెక్టరేట్ ఆఫ్ హైదరబాద్ సంజయ్ కుమార్ హజరై పరిసరాలను పరిశుభంగా ఉంచు - కోనాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ఒక చోట డంపింగ్ చెయ్యాలని వాలంటీర్స్ కు సూచించారు. ఎన్ ఎస్ ఎస్- కోఆర్డినేటర్ డా. కె. ప్రవీణ మాట్లాడుతూ, పరిసరాలను శుభంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి రోగాలు రావని, బస్టాండ్, రైల్వేస్టేషన్ మరియు తెలంగాణ చౌరస్తా మొదలగు ప్రాంతాలలో 400 కిలోగ్రాముల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి మునిసిపాలిటి డంపింగ్ యార్డుకు చేర్చారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రవికుమార్, డా. అర్జున్ కుమార్, డా. శివకుమార్ సింగ్, జ్ఞానేశ్వర్, గాలెన్న, ఇమ్మానియేలు, స్వాతి, శ్రీమణి, శ్రీనివాసులు, ఈశ్వర్, డా. రాఘవేందర్, డా. చిన్నాదేవి మరియు 400 వాలంటీర్స్ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి : ఎస్సై రమేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కల్వకుర్తిలో చోటుచేసుకుంది. శుక్రవారం కల్వకుర్తి ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు గురువారం రాత్రి నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి తర్నికల్ గ్రామ శివారులోని సబ్ స్టేషన్ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు, మృతుని వయసు దాదాపు 40 సంవత్సరాలు ఉంటుందని ఎత్తు 5.2 చామన చాయ, నలుపు రంగు ప్యాంటు, చొక్కా ఉందని తెలిపారు, మృద్దేహం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదిలో ఉందని ఎస్సై పేర్కొన్నారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## తూర్పు గార్లపాడులో కర్ణాటక ఎమ్మెల్యే
## - చల్లకెరె కాంగ్రెస్ ఎమ్మెల్యే రఘుమూర్తి



**రాజోలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తూర్పు గార్లపాడు గ్రామం లో శుక్రవారం కర్ణాటక రాష్ట్రం చల్లకెరె కాంగ్రెస్ ఎమ్మెల్యే రఘుమూర్తి కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ వాతావరణంమారడంపై, సమీకరణలు కూడా మారుతుండడంతో ఎమ్మెల్యే రఘుమూర్తి ప్రజల నాడి తెలుసుకున్నారు. అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల పరిధిలో ప్రభుత్వం చేస్తున్న పనులు, ఏ వర్గాల నుంచి వ్యతిరేకత వస్తుంది. వారు ఏ పార్టీకి దగ్గరగా ఉన్నారు. ఏ నేతకు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఆ నేత సామాజిక వర్గం ఏ వైపు మొగ్గు చూపుతుందనే అంశాలపై కార్యకర్తలతో చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటి పథకాలను ఓటర్లకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దస్తగిరి, గోపాల్ రెడ్డి, దేవదాసు, చిన్నరాజు, ప్రభాకర్, రాజు, క్రిష్ణ, బ్రహ్మేష్, సంజన్న, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొత్త చేరికలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపూర్ మండలంలో లిమేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం మొదలుకొని... మధ్యాహ్నం లినాగరాల ఫస్ట్ సెంటర్ కు చేరుకున్నారు. మేఘా రెడ్డి నాగరాల గ్రామ ప్రజలు ఘనంగా డప్పులతో... మరియు ఆటపాటలతో స్వాగతం పలికారు. అనంతరం లినరేందర్ రెడ్డి ఇంటి దగ్గర భోజన కార్యక్రమం ముగించుకున్నారు. ఆ తర్వాత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో... గ్రామ యువకులు దాదాపు 30 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన యువకులు మాట్లాడుతూ నాగరాల గ్రామానికి నరేందర్ రెడ్డి ఎన్నో మంచి పనులు...సేవలు చేశారని అందుకే వారి వెంటే మా అడుగులు వేస్తామని...నాగరాల గ్రామం అభివృద్ధి చెందాలంటే అది మేఘా రెడ్డి మరియు నరేందర్ రెడ్డి లకే సాధ్యం అని...అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, డి బాలరాజు,కురుమూర్తి, ఆనంద్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య యత్నం కేసులో నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హత్య యత్నం కేసులో ఓ వ్యక్తికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించిన సంఘటన శుక్రవారం కల్వకుర్తి కోర్టులో చోటుచేసుకుంది. ఎస్ ఐ రమేష్ తెలిపిన వివరాలు. కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన దేవర బోయిన గోవిందు కుటుంబ కలహాలను మనసులో పెట్టుకొని వరుసకు బావ అయినా కోట ముత్యాలుపై కత్తితో దాడి చేశాడు. దాడిలో ముత్యలుకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ చెప్పారు. బాధితుడి పిర్యాదు మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 227/2022/అండర్ సెక్షన్ 307ఐపిసి కింద కేసు నమోదు అయ్యింది. అప్పటి సిఐ సైదులు కేసును దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రాన్ని కోర్టు లో దాఖలు చేశారు. ఈ మేరకు పిపి తిరుపతయ్య కేసుకు సంబంధించి 15 మంది సాక్షులను కోర్టు లో ప్రవేశ పెట్టారు. సాక్షుల పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం కల్వకుర్తి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి. ఎ. శ్రీదేవి నేరస్తుడైన దేవరబోయిన గోవిందు కు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ ఐ రమేష్ తెలిపారు. సదరు కేసులో సాక్షులను ప్రవేశపెట్టడంలో, కేసును సజావుగా నడిపించడంలో కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ బాలు యాదవ్, ఎస్ఐ రమేష్ లను డి.ఎస్.పి పార్థసారథి గౌడ్, సిఐ ఆంజనేయులు అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 మంది క్రియాశీలక కార్యకర్తలు శుక్రవారం రోజున స్థానిక బిఆర్ఎస్ నాయకుడు నాగం తిరుపతిరెడ్డి ఉమ్మడి జిల్లా సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శానాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేతలు కార్యకర్తలు సుమారు 20 మంది వరకు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వీరందరిని తిరుపతిరెడ్డి, రఘు యాదవ్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, శానా పెల్లి నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ యొక్క పనులు, పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు, పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## షా బజార్ పాఠశాల ఉపాధ్యాయులపై అసహనం



**మహబూబ్‌నగర్ విద్యా విభాగం మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల శా బజార్‌లో ఉన్నతి కార్యక్రమం అమలు తీరును శుక్రవారం జిల్లా అకాడ మిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ పర్యవేక్షిం చారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అమలవు తున్న లక్ష్య కార్యక్రమం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పాఠనా సామర్థ్యాలను పరిశీలించారు. ఉన్నతి కార్యక్రమము అమలును పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులతో, ప్రధానోపాధ్యా యంతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. మీటింగ్‌లో టైం టేబుల్ నిర్వహణ, లైబ్రరీ పీరియడ్ నిర్వహణ, టీచర్స్ డైరీ పై సూచనలు ఇచ్చారు. పాఠశాల నిర్వహణలో ఉన్న లోపాలగురించి ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం పరిచారు. లోపాలన్నింటిని సవరించుకోవాలని ఆదేశించారు.

## సౌత్ జోన్ టోర్నీలో పియు సత్తాచాటాలి



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటిలో పురుషుల ఫుట్ జట్టును ఎంపికసీజేసినట్లు పియు పిడి డా వై.శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు కేరళ యూనివర్సిటీలో జరుగు సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పలు క్రీడాంశాలలో ఎన్నికైన క్రీడాకారులు పాలమూరు ఖ్యాతిని చాటాలని పియు విసి రాథోడ్,పిడి శ్రీనివాసులు, డా ప్రవీణ అన్నారు. కార్యక్రమంలోఫుట్ బాల్ కోచ్ వెంకట్రాములు, భానుకిరణ్, నీకేశ్, డా కె. సత్యభాస్కార్ రెడ్డి ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా ప్రవీణ, డా అర్జున్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు మండలానికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాక - జెడ్పిటిసి రఘుపతి రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలానికి నేడు వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రానున్నట్లు పెద్దమందడి జెడ్పిటిసి రఘుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమందడి మండలంలోజగత్ పల్లి మణిగిల్ల మొజెర్ల మద్దిగట్ల అమ్మపల్లి చిన్నమందడి దొడగుంటపల్లి అనకాయ పల్లి తండా ప్రచారంలో పాల్గొంటారని వారు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో పెద్దమందడి మండల కేంద్రంలో భారీ రోడ్ షో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దమందడి మండల ప్రజలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలిపె లక్ష్యంగా భారీ సంఖ్యలో తరలివచ్చి నీళ్ల నిరంజన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దమందడి మండల జడ్పిటిసి రఘుపతి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో అలంపూర్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించా : ఎమ్మెల్యే అబ్రహం





**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ లో చేరి మొదటిగా నియోజక వర్గనికి విచ్చేసిన అలంపూర్ శాసన సభ్యులు దర్శనం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నా పేరు ప్రకటించిన చివరకు బీఫామ్ ఇవ్వలేదు నాకు టికెట్ రాకుండా కొందరు అడ్డుకున్నారన్నారు. మాజీ ఎంపీ మందా జగన్నాథం కూడా టికెట్ విషయంలో మోసం చేశారు. అల్లంపూర్ అభివృద్ధి చేయాలంటే అన్ని రంగాలపై పరిజ్ఞానం లేని వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. అల్లంపూర్ నియోజకవర్గానికి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలంటే అసెంబ్లీలో కానీఐఏఎస్ ఆఫీసర్లతో మాట్లాడగలిగే అర్హత ఉన్న వ్యక్తి నీ పుల్లూరు గ్రామంలో చదువుకున్న వ్యక్తి లేరా అన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో ఒకరి పెత్తనం ఏంటి.ఈరోజు ఒక్కరోజే కాదు.2014 సంవత్సరంలో కూడా ఇలానే చేశారు సంపత్ కుమార్ మరియు నా విషయంలో ఇలా చేశారు. ఆధిపత్యంని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరా. అల్లంపూర్ ప్రజలారా చదువుకున్న వ్యక్తి, కాబట్టి అవగాహన కలిగిన వ్యక్తి సంపత్ కుమార్ నుగుర్తించండి. ఎలాంటి పదవులు ఆశించకుండాస్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేర.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలి : సిఐ రామ్ లాల్

**కృష్ణ మేజర్ న్యూస్ :** సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టాలని సిఐ రామ్ లాల్ సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అదేశాలు మేరకు శుక్రవారం మండల పరిధిలోని జాతీయ రహదారి 167 సరిహద్దు కృష్ణ చెక్ పోస్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల 30 నా జరగబోయే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చే ప్రతి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి వాహనాల పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం,నగదు, బంగారం,ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టాలని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ. 50 వెల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే వాటికి సంబంధిత అధారాలు, పత్రాలు చూపాలని లేని పక్షంలో ఆ డబ్బులను సీజ్ చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. ఎన్నికల సహజవుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆనంతరం సిఐ పలు వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ సురేందర్, ఎక్సైజ్ , పోలీస్ అధికారులు , సాయుధ బలగాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ మండల కేంద్రానికి చెందిన బీఆరెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబ్ పెట మండల కేంద్రానికి చెందిన సుంకి మల్లేష్,మాడెమోని గోపాల్ మరియు 20 మంది అధికార బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల శాసనసభ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని,నిరుద్యోగులకు అన్యాయం చేసిందని గురువారం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి ని మెజారిటీ తో గెలిపిచుకుంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఒత్తిడితో స్థానిక పోలీసు యంత్రాంగం మెల్లగా వ్యవహరిస్తోంది : మో అబ్దుల్ ఖాదర్

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా 74 అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రగతిశీల సమాజ్ పార్టీ శాసనసభ అభ్యర్థి & ప్రగతిశీల సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రగతిశీల సమాజ్ పార్టీ సభ్యులు మరియు అతని మద్దతుదారుల సమావేశంలో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అధికా పార్టీ ఒత్తిళ్లతో స్థానిక పోలీసు యంత్రాంగం అతనితో దురుసుగా ప్రవర్తిస్తోంది. తనకు భద్రత కల్పించాలని స్థానిక పోలీసు యంత్రాంగం ఎన్నిసార్లు డిమాండ్ చేసినా నేటికీ తనకు ఎలాంటి భద్రత కల్పించలేదని, తన భద్రత విషయంలో తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్, చీఫ్ ఎలక్ట్రికల్ సిఫారస్ చేసిన తనకు ఎలాంటి భద్రత కల్పించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఇప్పటికే మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక పరిపాలనకు పంపబడింది. ఈ సమస్యపై తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఖాదర్ ప్రగతిశీల సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ ఇంజనీర్ సునీల్ కుష్వాహకు నివేదించారు. రానున్న 24 గంటల్లో తనకు భద్రత కల్పించకపోతే రేపటి నుంచి మహబూబ్‌నగర్ జిల్లాలోని జిల్లా ఎన్నికల కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతానని, దీనికి స్థానిక పోలీసు యంత్రాంగం మాత్రమే బాధ్యత వహిస్తుందని శ్రీ ఖాదర్ స్థానిక పోలీసు అడ్మినిస్ట్రేషన్‌ను సవాలు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందినవారు. అతను ఇంతకుముందు తనతో కిడ్నాప్ చర్య మరియు ఇతర రకాల బెదిరింపు సంఘటనలను ఎదుర్కొన్నాడని, అయితే ఈ వివరాలన్నీ తెలిసినప్పటికీ స్థానిక పోలీసు పరిపాలన దాని గురించి పట్టించుకోలేదని అతను చెప్పాడు. తనతో మళ్లీ అలాంటి సంఘటనలు జరగాలని వారు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.

## పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీస్ సిబ్బంది కి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వనపర్తి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది చేయాల్సినా, చేయకూడని విధుల జాబితాను సిద్ధం చేసి అందజేశా మన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నియంత్రణలో పోలీస్ యంత్రాంగం క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో విధులలో ఉన్న స్టాటిక్ పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లు తమ ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్, పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ కు 100 మీటర్ల వ్యాసార్ధంలో గుమిగూడడం, వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడలన్నారు. పోలీస్ స్టేషన్,ఎస్ హేచ్ ఓ, మొబైల్ పార్టీ ఇంచార్జీ , క్యూ ఆర్ టీ,ఎస్ ఎస్ టీ మొదలైన ముఖ్యమైన ఫోన్ నంబర్‌లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మొబైల్ పార్టీకి లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలన్నారు. ఓటర్లను క్యూ లైన్లో నిలబెట్టాలని, అగ్గిపెట్టెలు, యాసిడ్, సెల్ ఫోన్లు, ఇంక్ పెన్నులు, నీళ్ల సీసాలు, మారణాయుధాలు, తుపాకీలు మొదలైన నిషేధిత పదార్థాలతో ఎవరినీ పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతించ వద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించకూడదన్నారు.

## గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాల కవాతు:



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల పరిధి లోని నాగపూర్ తలుపునూరు గ్రామాలలో ఉన్న ప్రధాన రహదారి గుండా శుక్రవారం రోజున కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికలలో ప్రజలు ఎవరికి భయపడకుండా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోని ఓటు వేయాలని. వారికి తెలియజేయడానికే ఈ కవాతు నిర్వహించామని స్థానిక రేవల్లి ఎస్సై శివకుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహం లో శుక్రవారం వివిధ పార్టీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. జిల్లా కేంద్రానికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి, జిల్లా మత్య కార డైరెక్టర్ పుట్ట బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ ముదిరాజు, నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో చిన్న మందడి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రవి ముదిరాజ్‌తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి ని చూసి జరుగబోయే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పార్టీలోకి చేరడం జరిగిందని వారు వివరించారు. పార్టీలో పని చేసే వారికి ఎల్లపుడు సముచిత న్యాయం ఉంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గ్రంధాలయ చైర్మన్ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, పార్టీలో చేరిన వారు వార్డు మెంబర్ రాఘవేందర్, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌లను త్వరగా పంపిణీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో ఎన్నికల సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లను త్వరగా పంపిణీ చేయాలని ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పంపిణీ అధికారికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది పంపిణీ గదిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశిలించారు. జోగులాంబ గద్వాలలో ఇతర జిల్లాలకు చెందిన ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ లు సకాలంలో పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ లు మొత్తం 1640, అలాగే అలంపూర్ నియోజకవర్గానికి కేటాయించిన ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ లు మొత్తం 1424 ఉన్నాయని, వీటిని సకాలంలో పంపిణీ చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డి ఎల్ పీఓ వెంకట్ రెడ్డి, కేటిదొడ్డి తాసిల్దార్ సరితారాణి, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటరు స్లిప్పు కావాలా రూ.30 తీసుకురండి

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఓ అంగన్వాడీ టీచర్ ఓటరు స్లిప్పు రూ.30 కు విక్రయిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చి సమీపంలో ఓటరు స్లిప్పు లబ్దిదారులకు కాల్ చేసి.. ఒక్కో స్లిప్ కోసం రూ.30 తీసుకు రావాలని చెబుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే.. పొంతన లేని సమాధానాలు ఇస్తూ దాటవేస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఉచితంగా ఇవ్వాల్సిన ఓటరు స్లిప్పులకు డబ్బుకు వసూలు చేయడం ఏమిటని ఓటర్లు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

### - సరిపడ సభ్యులు లేని జనరల్ బాడీ
### - సభ్యులు లేక ఖాళీగా కూర్చులే దర్శనం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు స్వల్పంగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు అయితే నలుగురు ఎంపీటీసీలు, ముగ్గురు సర్పంచులు ఒక కోఆప్షన్ మెంబర్ మాత్రమే పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఏర్పాటు చెయ్యాల్సి ఉండగా ఎవ్వరు రాకపోవడంతో 3.30 గంటలకు ప్రారంభించి వచ్చిన కొంతమంది అధికారులు వారి నివేదికలు ఒక్కొక్క నిమిషం చదివి మమా అనిపించారు.అనంతరం ఎంపీపీ,జడ్పీటీసీ వచ్చిన సభ్యులకు నమస్కారం తెలిపి చాయ్ బిస్కెట్ తో సమావేశాన్ని ముగించారు.

# పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి ధర్నా

### - పెద్దకొత్తపల్లి, చిన్నంబాయి, కోడేరు, కొల్లాపూర్ ఎస్ఐలను సస్పెండ్ చేయాలి
### - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తన అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్ గేటు ముందు ధర్నా చేపట్టిన జూపల్లి. గురువారం రాత్రి తన కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా ధర్నా చేపడుతున్నామని, పోలీసులు బీఆర్ఎస్ పార్టీ కి అనుకూలంగా పనిచేస్తూ కాంగ్రెస్ నాయకులపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించిన జూపల్లి కృష్ణారావు. కెసిఆర్ జిల్లాలు ఎవరు చేయమన్నారని ఎస్సై, ఎమ్మెల్యేలను కొనుక్కొని కొల్లాపూర్ నియోజకవర్గంని బస్తూ పట్టించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్ నుండి ఆడించినట్లు ఆడుతున్న స్థానిక ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి. గతంలో నేను ఎమ్మెల్యేగా మంత్రిగా చేశాను కానీ ఇలాంటి అరాచకాలు ఎన్నడు చేయలేదు నీకు అనుకూలమైన చిన్నంబావి కోడేరు పెద్దకొత్తపల్లి కొల్లాపూర్ ఎస్ఐలను పిలిపించుకొని కొల్లాపూర్ నియోజక వర్గంలో అక్రమంగా కేసులు పెట్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూన్నా ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి బాల వెంకటరమణ ఎస్సై మీ తాత జాగిరా స్టేషన్ ఖబర్దార్ జాగ్రత్త అని అన్నారు. నీవు ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి తొత్తుగా వివరిస్తున్నారు అది మానుకో పోలీసులంటే నాకు గౌరవం ఉంది మీలాంటి వాళ్ల వలన పోలీస్ డిపార్ట్మెంట్కు చెడ్డపేరు వస్తుంది ఇప్పటికైనా నీ ప్రవర్తన మానుకో లేకుంటే దానికి పరిహారం తప్పదని జూపల్లి వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణలో రాక్షస పాలన జరుగుతుందని రాయలసీమ లాంటి రౌడీలను తీసుకొచ్చి కొల్లాపూర్ లో పని చేపిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జూపాలితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడానికే బిఆర్ఎస్, కాంగ్రెస్ నాటకాలు

### - బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ





**చిన్నచితకుంట మేజర్ న్యూస్ :** ప్రజలను మోసం చేయడానికి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి కి మద్దతుగా రోడ్ షో లో ఆమె తో పాటు జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి దేవరకద్ర బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితులకు దళిత బంధువు ఇచ్చి రూ,3, లక్షలు కమిషన్ తీసుకున్నారని ఆమె ఆరోపించారు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు గృహలక్ష్మి పథకము ప్రజల ముందుకు తీసుక రావడం జరిగిందనీ ఆమె తెలిపారు తెలంగాణ ప్రభుత్వం భర్తలు చనిపోయి ఐదేళ్లు దాటిన భార్యలకు పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు నిరుపేదలకు నరేంద్ర మోడీ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ, 10 లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే కరెంట్ బిల్లు లేకుండా ఇంటి మీద సోలార్ పెట్టుకోవడం జరుగుతుందన్నారు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ, 5, లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసిందని ఆమె తెలిపారు ,కాంగ్రెస్ పార్టీ,6, గ్యారెంటీలు కాదు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల్లో గెలిచిన 30, మంది ఎమ్మెల్యేలు బి,ఆర్ఎస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇస్తుందా అని ఆమె అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు సంక్షేమం మహిళ సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆమె తెలిపారు దేవర కద్ర నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి అమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు, దేవరకద్ర నియోజక వర్గానికి గత పాలకులు చేసిందేమీ లేదని ఒకసారి బిజెపి పార్టీకి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి యువకుడైన టువంటి నాకు ఈ నియోజకవర్గ ప్రజలందరూ అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని దేవరకద్ర,బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు లక్షల కోట్ల,నిధులను ఇస్తుందని వాటి ద్వారానే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా కేంద్రం ఇచ్చే నిధులతో రోడ్లు గ్రామాలలో వీధిలైట్లు పరిశుభ్రత అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు నేడు అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం నిధులతో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నంబి,రాజు దేవరకద్ర అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, మండల వైస్ ఎంపీపీ కే, సుమతి, రమేష్, బిజెపి మండల అధ్యక్షులు దశరథ్, నాయకులు మాధవరెడ్డి భరత్ భూషణ్ చింతకాయల వేణుగోపాల్, వికాస్ టైలర్ నరసింహ బాలచంద్రుడు మనోహర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకం

### - నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్, మిథిలేష్ మిశ్రా




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్, మిథిలేష్ మిశ్రాలు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం మైక్రో అబ్జర్వర్లకు ఓటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ సాధారణ పరిశీలకులు మితిలీష్ మిశ్రా మాట్లాడుతూ. స్వేచ్ఛగా, సజావుగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంతో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రతి దశలో నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు. జిల్లాలోని 210 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లును ఎన్నికల సంఘం నియమించిందన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ నిర్వహణ అలాగే మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. 29వ తేదీ రోజునే మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ముందుగా పోలింగ్ కేంద్రాల మౌలిక వసతులను పరిశీలన చేయాలని సూచించారు. 30వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ ప్రక్రియ నుంచి పూర్తి సాయి పోలింగ్ పూర్తి అయ్యేవరకు సూక్ష్మస్థాయిలో పరిశీలన చేసిన అంశాలను అనెక్సర్ 28 లో నమోదు చేసి అదే రోజు రాత్రి రిసీవింగ్ సెంటర్లో నేరుగా జనరల్ అబ్జర్లకు అందజేయాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7 గంటలకే ప్రారంభం కావాలని ఏదైనా కారణాలతో ఉదయం 8 గంటల వరకు కూడా వెంటనే తమకు తెలియపరచాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకుంటే అట్టి పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాకు పోలింగ్ ప్రారంభమయ్యేప్పటినుండి పోలింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఈవీఎంలను తరలించేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలను ఆయన అవగాహన కల్పించారు. కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గాల మరో సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ మాట్లాడుతూ. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని, బూత్ లో ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని సూచించారు. పి.ఓ డైరీ లో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా పరిశీలన చేయాలని అలాగే ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా ఈవీఎంలు సరిగా అనుసంధానం చేశారా మాక్ పోలింగ్ తర్వాత క్లియర్ బటన్ నొక్కరా లేదా పరిశీలన చేయాలని సూచించారు. ఓటర్ ఐడి కార్డుల తో వచ్చి ఓటు వేస్తున్నారా పరిశీలన చేయాలని అన్నారు. ఈవీఎంలు పద్ధతి ప్రకారంగా సీల్ చేసారా లేదా చూడాలని అన్నారు. 17ఏ సరిగా రాస్తున్నారా అలాగే 17సి ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించబడినవా లేదా పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఈవీఎంల నిర్వహణ పనితీరుపై ఈవీఎం ట్రైనర్ రాఘవేందర్ శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.